# ఘనంగా గ్రాండ్‌క్వీన్స్ లీడర్‌షిప్ అవార్డ్స్

## - 48 మంది మహిళలకు సత్కారం



**హైదరాబాద్, మార్చి13(కెరటం ప్రతినిధి)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ యువ, జిల్లా 320ఏ ప్రతిష్టాత్మకమైన 'గ్రాండ్‌క్వీన్స్ లీడర్‌షిప్ అవార్డ్స్ 2024' వేడుకలను గచ్చిబౌలిలోని క్లబ్ బొటానికాలో మంగళవారం నిర్వహించింది. ఇది ఐదో సీజన్. ఈ ఈవెంట్‌ను సెలబ్రేషన్ మేకర్స్ ఆర్గనైజ్ చేశారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ మద్దతు ఇచ్చింది. ఈ వేడుకలలో నలభై ఎనిమిది మంది మహిళలను సత్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ మీర్ నవాబ్ నాసిర్ అలీ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల కన్వీనర్, వ్యవస్థాపకుడు డాక్టర్ సౌరభ్ సురేఖ, సహ వ్యవస్థాపకురాలు రూపా సురేఖ మాట్లాడుతూ గ్రాండ్‌క్వీన్స్ క్లబ్ ఈ కాన్సెప్ట్‌పై ఏడు సంవత్సరాలుగా పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళా అచీవర్స్, లీడర్స్ తో అద్భుతమైన సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ అవార్డుల కోసం 108 రంగాల నుంచి నామినేషన్లు ఆహ్వానించామని చెప్పారు. ఇది 5వ సంవత్సరంలో ఉందన్నారు. ఈ అవార్డులు 2020లో హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయని తెలిపారు. అప్పటి నుంచి భారతదేశం మొత్తం పర్యటిస్తోందన్నారు. గ్రాండ్ క్వీన్స్ కోల్‌కతా, భువనేశ్వర్, పాట్నా, అజ్మీర్ ఎడిషన్‌లు ఈ నెలలోనే జరగనున్నాయన్నారు. ఈ అవార్డు బంగ్లాదేశ్, యూఏఈ, యూఎస్ఏ, సింగపూర్, బెల్జియం తదితర దేశాల నుంచి విజేతలను కలిగి ఉందన్నారు. గ్రాండ్‌క్వీన్స్ క్లబ్ అనేది వర్కింగ్ ఉమెన్ ఫోరమ్ అన్నారు. వివిధ రంగాలు, వివిధ వయో సమూహంతో కూడిన నెట్వర్క్ అన్నారు. ఒకరికొకరు సహకరించుకోవడం, వృద్ధి చెందడం లక్ష్యమన్నారు. గ్రాండ్ క్వీన్స్ మధ్య సహకారాన్ని పెంచడానికి గ్రాండ్ క్వీన్స్ కాన్‌ఫ్లూయెన్స్, గ్రాండ్ క్వీన్స్ టాలెంట్ వాక్, గ్రాండ్ హెూమ్ చెఫ్ ఇండియా తదితర కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. చేనేతను ప్రోత్సహించడానికి డాక్టర్ సౌరభ్ సురేఖా 'చరా? ఫౌండేషన్' భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 15 మంది గ్రాండ్‌క్వీన్స్ చేనేత చీరలు ధరించారు. వీరంతా గ్రేస్‌ఫుల్ ర్యాంప్ వాక్ నిర్వహించారు. సారీ వాక్‌కు సెలబ్రిటీ ఫ్యాషన్ డైరెక్టర్ శ్రీకాంత్ గతాల కొరియోగ్రాఫ్ చేశారు. బ్యూటీ పార్ట్‌నర్‌గా ఆర్జే స్ప్లెండర్ బ్యూటీ అకాడమీ ఉంది. గ్రాండ్‌క్వీన్స్ కమ్యూనిటీ ఇప్పుడు హైదరాబాద్‌లోనే 200 పైగా గ్రాండ్‌క్వీన్‌లను కలిగి ఉంది. వీరిలో తొమ్మిది మంది గ్రాండ్‌క్వీన్‌లను షార్ట్‌లిస్ట్ చేశారు. ఈ తొమ్మిది మంది గ్రాండ్‌క్వీన్స్ 'క్వీన్ ఆఫ్ గ్రాండ్‌క్వీన్స్' అనే ప్రత్యేక టైటిల్ కోసం ఎంపిక ప్రక్రియ తర్వాత షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు. 'క్వీన్ ఆఫ్ గ్రాండ్‌క్వీన్స్'.. అనికా ఖరా, ఛాయా శర్మ, కృతిక శర్మ, ప్రవీణ్ నాయుడు తోట, డాక్టర్ సుధా జైన్, శిప్రా గాంధీ, డాక్టర్ తులసి కేబీ, పల్లవి వాలియా రాజ్, టీనా సిక్వేరా ఉన్మారు.





48 అవార్డు గ్రహీతల జాబితా క్రింద ఉంది. విజేతలు యంగ్‌స్టార్ నాలుగు కేటగిరీలుగా ఉన్నాయి. కెరీర్/పనిని ఇప్పుడే ప్రారంభించిన వారు 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు, 25-35 సంవత్సరాల వయస్సు గల టార్చ్ బేరర్, వీరు డొమైన్‌లో కనీసం 3 నుంచి 7 సంవత్సరాలు ఉన్నవారు, నాయకులు 35 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉంటారు, వీరు డొమైన్‌లో కనీసం 10 నుంచి 15 సంవత్సరాలు ఉన్నవారు, మైలురాళ్లను సాధించిన వారు. స్టాల్‌వార్ట్‌లు 50 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు, వీరు డొమైన్‌లో కనీసం 25 సంవత్సరాలు ఉన్మవారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి లయన్ హరినారాయణ్ భట్టాడ్, జిల్లా గవర్నర్, లయన్స్ డిస్ట్రిక్ట్ 320ఏ, లయన్ సీఏ ఎంకే పురోహిత్, లయన్స్ ఇంటర్నేషనల్ జీఎంటీ కోఆర్డినేటర్, ఎండీ 320, డాక్టర్ ప్రీతి రెడ్డి జీ, కన్సల్టెంట్ ఫెర్టిలిటీ, రెయిన్‌బో హాస్పిటల్, లయన్ సురేష్ జగ్నాని (జీఎల్టీ కోఆర్డినేటర్, 320ఏ), మోటివేషనల్ స్పీకర్ దర్పణ్ వాసుదేవ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. యశ్వంత్ అగర్వాల్, డైరెక్టర్ - కాన్సెప్ట్ ఆంబియన్స్, డాక్టర్ ఎస్.రవీందర్, డాక్టర్ ఆశిష్ చౌహాన్, విశేష్ సిన్హా, వందనా షెటే, ఎంఎస్ ఆంచల్ అగర్వాల్, డాక్టర్ జియా హస్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారిని అధిష్టానం గుర్తించాలి

- కాంగ్రెస్ పార్టీకి దిశ నిర్దేశం కేవలం ఎడవల్లి కృష్ణ వల్లే సాధ్యం
- పార్టీని కంటికి రెప్పలా నియోజకవర్గంలో కాపాడింది ఎడవల్లే..
- పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్

**కొత్తగూడెం, మార్చి13(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తించాలని, కాంగ్రెస్ పార్టీకి దిశ నిర్దేశం కేవలం ఎడవల్లి కృష్ణ వల్లే సాధ్యమని, పార్టీని కంటికి రెప్పలా నియోజకవర్గంలో కాపాడింది ఎడవల్లేనని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం స్థానిక ప్రెస్ క్లబ్‌లో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ అధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చింది, కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసింది, యాభై వేల సభ్యత్వాలు చేయింది పదిలక్షల రూపాయలు కట్టింది, ఏఐసిసి, పిసిసి తెలిపిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసింది, పార్టీ జెండాను పది సంవత్సరాలుగా మోసింది ఎడవల్లి కృష్ణ మాత్రమేనన్నారు. టికెట్ విషయాయంలో చిన్న మనస్థాపం చెంది వెళ్ళారు కానీ తను ఇష్టపూర్వకంగా వెళ్ళలేదని, కాంగ్రెస్ అంటే అతనికి ప్రాణం, వరంగల్ డిక్లరేషన్‌లో నియోజకవర్గం నుండి నాలుగు వేల మందిని తలించిన ఘనత ఎడవల్లికే దక్కిందన్నారు. రాహుల్ గాంధీ జొడో యాత్రలో సుమరు రెండు వేల మందితో యాత్రలో పాల్గొన్నారని, ప్రతి ఒక్క కార్యకర్తలు అండగా నిలిచారని, పార్టీ కోసం కొన్ని కోట్లు ఖర్చు పెట్టుకున్నాడు తప్ప ఒక్క పదవి కూడా అనుభవించలేదన్నారు. ఇప్పుడు కొత్తగూడెం నియోజకవర్గంలో కార్యకర్తల పరిస్థితి తెగిపోయిన గాలి పటంలా అయ్యిందని, మళ్ళీ పూర్వ వైబవం రావాలంటే కేవలం ఎడవల్లి కృష్ణ వల్ల సాధ్యమని, అతని స్థానంలో ఎవరు ఉన్న అలాగే చేస్తారని, ప్రతి సారి మోసం జరుగుతూనే వస్తుందని, నియోజకవర్గంలో మరల ఎడవల్లి కృష్ణ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని అధిష్టానం పునరలోచన చేసి ఎడవల్లి కృష్ణనీ పార్టీలోకి ఆహ్వానించాలని, ఎడవల్లి కృష్ణ కొత్తగూడెం నియోజకవర్గంలో బలమైన నాయకుడు, అధిష్టానం సమయం వృదా చేయకుండా తోంగరంగా కృష్ణని పార్టీలోకి తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో మంచి పట్టు ఉన్న నాయకుడు, బి.సి సామాజికవర్గం మంచి ఆదరణ కలిగిన వ్యక్తి ఏడవల్లి కృష్ణ తెలిపారు, కాంగ్రెస్ పార్టీని వీడిన వారందరూ కూడా చిన్న మనస్తాపంతో తప్ప ఉద్దేశపురుర్వకంగా కాదు ఎవరు వచ్చిన సాధనంగా ఆహ్వానించాలి అని కోరినారు, బిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి తిరిగి మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని, అదేవిధంగా ఎడవల్లి కృష్ణని కూడా తీసుకోవాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో ఏ బ్లాక్ అధ్యక్షులు వీరయ్య చౌదరి, దస్తగిరి జిల్లా మైనార్టీ నాయకులు కట్ట సోమయ్య, ఓబిసి అధ్యక్షులు, చారి, ఓబిసి టౌన్ అధ్యక్షులు, గుండా శ్రీను, మండల కార్యదర్శి, సాంబయ్య, బీసీ సెల్ కార్యదర్శి, రాము నాయక్ ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు, పెంకి శ్రీను టౌన్ ఎస్సీ సెల్, శ్రీను రూరల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావసరాల అనుగుణంగా
# అభివృద్ధి పనులు

- కొద్ది రోజుల్లోనే పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందాం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.4.95కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**కొత్తగూడెం, మార్చి13(కెరటం ప్రతినిధి)**

ప్రజల అవసరాలు అనుగుణంగా కొత్తగూడెం మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల్లో 4.95కోట్ల డిఎంఎఫ్, 14వ ఆర్థికసంఘం, పట్టణ ప్రగతి నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, బస్సు షెల్టర్, పార్కు, టెన్నిస్ కోర్ట్, కల్వర్టులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో దశలవారీగా నిధులు మంజూరి చేయించుకొని అభివృద్ధి చేతున్నామన్నారు. త్వరలో మిగిలిపోయిన పనులకు నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు శాశ్వత పరిస్కారమార్గాను అన్వేషిస్తున్నట్లు తెలిపారు, త్వరలో ఈ సమస్యకు పరిస్కారం లభిస్తుందని అన్నారు. అర్హులైన పేదలకు పాతకొత్తగూడెంలో ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పూర్తికి కృషి చేస్తానన్నారు. జిల్లా కేంద్రం ఆదర్శ%శీ%గా ఉండేలా ప్రత్యేక ద్రుష్టి సారించి అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు. వార్డు కౌన్సిలర్లు తమ ప్రాంత సమస్యలను తన దృష్టికి తీసుకొవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసిల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, అనిల్, స్థానిక నాయకులు సలిగంటి శ్రీనివాస్, ఫహీం, జహీర్, అజీజ్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు వివిధ వార్డుల ప్రజలు పాల్గొన్నారు.






## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కొత్తగూడెం, మార్చి13(కెరటం ప్రతినిధి)**

మాదిగలకు "ప్రత్యేక మాదిగ కార్పొరేషన్" ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల.రేవంత్ రెడ్డికి, మాజీ యస్.సి. కార్పొరేషన్ చైర్మన్, మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ, మాదిగలను చైతన్య పరుస్తున్న డా.పిడమర్తి రవి పోటోలకు మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగు జోగారావు అధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కూలి లైన్‌లో ఘనంగా పాలాబి షేకం చేసినారు. ఈ సందర్భంగా మోదుగు.జోగారావు మాట్లాడు తూ మాదిగలకు, మాదిగ ఉపకులాకు సపరేట్ "ప్రత్యేక మాదిగ డెవలప్ మెంట్ కార్పొరేషన్" ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు. యస్. సి. వర్గీకరణలో మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనకు ముఖ్యమంత్రి చొరవ తెసు కోవాలని కోరినారు. జనాభా దామాషా ప్రకారం మాదిగ కార్పొరేషన్"కు నిధులు కేటాయించా లని కొరినారు. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో గజ్జి.శ్రీనివాస రావు, నాగేశ్వరరావు, సునీత, పద్మ, శిరీష, పవన్, కుమార్, రాజేందర్. గోపి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 15 నుండి ఒంటి పూట బడులు నడపాలి

### టిపిటిఎఫ్ సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ మల్లెల్లి



**సత్తుపల్లి, మార్చి13(కెరటం ప్రతినిధి)**

తీవ్రమైన ఎండలు ,ఉష్ణోగ్రతలు ఉన్న దృష్ట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జారీ చేసిన విద్యాశాఖ నిబంధనల మేరకు ఈ నెల 15వ తారీకు నుండి అన్ని ప్రైవేట్ పాఠశాలలో కచ్చితంగా ఒంటిపూ ట బడులు నిర్వహిం చాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం సత్తుపల్లి డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మల్లెల్లి అన్నారు. సత్తుపల్లిలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరము ఫిబ్రవరి నుండే విపరీతమైన ఎండలు ఉన్న దృష్ట్యా విద్యాశాఖ నిబంధనలు ఏ విధంగా ఉన్నాయో అదేవిధంగా మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నడపాలని అన్నారు. విద్యార్థులకు వేసవికా లంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చల్లని నీరు ,ఫ్యాన్ వసతులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వడదెబ్బలు తగలకుండా సంబందిత యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఒంటి పూట పిల్లలకు మాత్రమే సెలవు ఇచ్చి టీచర్లని క్యాంపెనింగ్ పేరుతో ఎండలో హింసించే ప్రైవేటు విద్యా సంస్థల పైన యజమా న్యాల పైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులను, జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ బాధ్యులు వంశీ, మురళి, అంజయ్య, గోపాలరావు, మండల నాయకులు పాల్గొన్నారు.



## కన్స్యూమర్ రైట్స్ డే ఆహ్వాన పత్రికలు అందజేత

### కలెక్టర్, ఎస్పీకి అందజేసిన కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా అధ్యక్షులు పుదారి శ్యామ్



**కొత్తగూడెం, మార్చి13(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 15న కన్స్యూమర్ రైట్స్ డేను పురస్కరించుకుని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆద్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ రోడ్డులో గల శ్రీ సాయి రాం ఫంక్షన్ హాల్ నందు సౌత్ రీజియన్ స్థాయిలో ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా అధ్యక్షులు పుదారి శ్యామ్ నేతృత్వంలో వేడుకలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సంగం వెంకటపుల్లయ్యకు బుధవారం వారి వారి కార్యాలయాల్లో కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ ఎల్.వాసంతి, రాజు తదితరులు పాల్గొన్నారు.